RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

సంపుటి - 1 సంచిక - 178 మంగళవారం 26 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## తొలిసారిగా రైల్వే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్..



4లో.

# కేసీఆర్ ప్రచార శంఖరావం

## ఉగాది తర్వాత ముహూర్తం!

- 17 లోక్‌సభ స్థానాల్లో సభలూ, ర్యాలీలూ
- అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోలు
- కార్నర్ మీటింగ్‌లకు ఇంపార్టెన్స్
- బస్సులోనే ప్రయాణించే అవకాశం
- సెకండరీ కేడర్‌కు ప్రచారంలో ప్రాధాన్యం
- పార్టీ పటిష్టతపై కూడా దృష్టి పెట్టిన గులాబీ అధినేత

2లో.



# డ్రగ్ పార్శిళ్ల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దు..

## టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరిక


**సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తం చేసిన టీఎస్ఆర్టీసీ ఎండీ**

**ఈ తరహా మోసాలకు గురైతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని సూచన**

**ఇటీవల ఐఐటీ హైదరాబాద్ పీహెచ్‌డీ స్కాలర్ నుంచి రూ.30 లక్షలు దోచేశారని వెల్లడి**



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయంటూ పోలీసుల మాదిరిగా ఫోన్ కాల్స్ చేసి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పలు కీలక సూచనలు చేశారు. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయంటూ ఎవరైనా ఫోన్ కాల్స్ లేదా ఐవీఆర్ కాల్స్ చేస్తే స్పందించవద్దని హెచ్చరించారు. మిగతాది 2లో...



## మనవడు తో కలిసి హోలీ వేడుకల్లో

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** తెలంగాణలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నా, పెద్దా రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో మనవడు రేయాన్స్‌తో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.భార్య గీతారెడ్డితో కలిసి మనవడిపై రంగులు చల్లుతూ ఉత్సాహంగా కనిపించారు.తాత ఒళ్లో కూర్చుని రేయాన్స్ చిరునవ్వులు చిందించాడు.

# రుణ మాఫీపై ప్రభుత్వం తక్షణం ప్రకటన చేయాలి

## లేదంటే రైతులతో కలిసి సచివాలయ ముట్టడి

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ అగ్ర నేత హరీష్ రావు : రుణాలు చెల్లించొద్దని అన్నదాతలకు సూచన**




**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** రుణమాఫీపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం ప్రకటన చేయకపోతే లక్షలాది రైతులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని మాజీ మంత్రి, బిఆర్ఎస్ అగ్ర నేత హరీష్ రావు ప్రకటించారు. పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయని, అందుకే రుణమాఫీపై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హరీష్ రావు తెలంగాణ భవన్‌లో మీడి యా సమావేశంలో మాట్లా డుతూ%ొా%ఓ వైపు రైతుబంధు లేక, సాగు నీరు, కరెంట్ సరిగ్గా లేక పంటలు ఎండిపోతుంటే%ొా%మరో వైపు బ్యాంకుల వారు అప్పులు కట్టాలని రైతులకు నోటీసు లు జారీ చేస్తున్నారని, కోర్టుల్లో కేసులు పెడుతామని లీగల్ నోటీసులు జారీ చేశారని ఆయన మండిపడ్డారు. మిగతా 2లో.

# కేజ్రీవాల్ కు మరిన్ని చిక్కులు..



2లో.

**ఆప్ కు ఖలిస్థానీ గ్రూపులు రూ. 133 కోట్లు ఇచ్చాయన్న గురుపత్వంత్ సింగ్**

**2014-22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి ఆప్ కు నిధులు అందాయన్న గురుపత్వంత్**

**టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చారని వ్యాఖ్య**


**2014లో న్యూయార్క్ లో ఖలిస్థానీ అనుకూలవాదులు, కేజ్రీవాల్ భేటీ అయ్యారని వెల్లడి**

# ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ ఎపిసోడ్‌లో కొత్త కోణం..

# తెరపైకి రవిపాల్



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** ప్రణీత్ రావుఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కోణం వెలుగు చూసింది. రియల్ ఎస్టేట్, ఫార్మా, సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమానుల ఫోన్లను ప్రణీత్ ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.ప్రతిపక్ష నేతలతో టచ్‌లోకి వెళ్లిన రాజకీయ, వ్యాపారులను ప్రణీత్‌రావు గ్యాంగ్ బెదిరించినట్లు తెలిసింది. వ్యాపార వేత్తల వాయిస్‌ను వారికే వినిపించి బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం.ఆడియోలు బయటకు రావొద్దంటే బీఆర్ఎస్ నేతలకు డబ్బులు ఇవ్వాలని ప్రణీత్ రావు డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. బెదిరింపు ఆడియోలను వ్యాపారుల ముందు పెట్టి వారిచేత ప్రణీత్ గ్యాంగ్ ఎలక్టోరల్ బాండ్స్ కొనిపించినట్లు గుర్తించారు. కొన్ని సంవత్సరాలుగా వ్యాపారులు



అత్యధికంగా బీర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్లు కొన్నట్లు తేలింది.మరోవైపు ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ ఎపిసోడ్‌లో రవిపాల్ కీలకంగా మారారు. ఎస్ఐబీ టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉన్న రవిపాల్ నేతృత్వంలోనే ట్యాపింగ్ డివైజ్‌లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా డివైజ్‌ను తీసుకొచ్చిన రవిపాల్, ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరుతో ఇజ్రాయిల్ నుంచి ట్యాపింగ్ డివైజ్‌లు దిగుమతి చేసినట్లు సమాచారం. ఇందుకు రవిపాల్‌కు ఎస్ఐబీ కోట్లలో డబ్బులు చెల్లించినట్లు తెలిసింది.రవిపాల్, ప్రభాకర్ కలిసి ఆధునాతన డివైజ్‌లను దిగుమతి చేసుకున్నట్లు పోలీసులు విచారణలో తేలింది. 300 మీటర్ల పరిధిలో మాటలను వినే వీలున్న డివైజ్‌లు తెచ్చిన రవిపాల్ ..రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో ఆఫీస్ తీసుకొని డివైజ్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. రేవంత్ ఇంట్లో జరిగే ప్రతి విషయన్ని ఎప్పటికప్పుడు ప్రణీత్‌రావు, రవిపాల్ విన్నారు. ఈ క్రమంలో రవిపాల్‌ను ప్రశ్నించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

# మాదిగల అభివృద్ధికి సీఎం హామీ

## మాజీ ఎమ్మెల్యే సంపత్ వెల్లడి

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్: :** మాదిగల అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తు తన బాధ్యతని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ మీడియాకు తెలిపారు.సోమవారం సీఎం నివాసానికి వెళ్లి ఎస్సీ సంక్షేమంపై మాట్లాడినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం.. ఎస్సీల్లో ఉపకులాల సమతుల్యత అనే అంశంపై చర్చించినట్లు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్రం పరిధిలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని, అవసరమైన సహకారం అందిస్తానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. వందరోజుల పాలనలో చేపట్టిన అన్ని నియామకాలూ సామాజిక న్యాయంతో కూడుకున్నవేనని ఆయన గుర్తుచేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేశ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థుల మొత్తం లిస్ట్ వచ్చేసింది..

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల లిస్ట్ మొత్తం వచ్చేసింది. తెలంగాణలోని మొత్తం 17 లోక్ సభ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో అభ్యర్థుల ఎంపికలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నిమగ్నమయ్యాయి. మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకుగాను ఇప్పటికే పలువురు అభ్యర్థులను పార్టీలు ప్రకటించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అట్టర్ ఫ్లాప్ అయిన బీఆర్ఎస్ .. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి రాష్ట్ర ప్రజలు తమవైపే ఉన్నారని చెప్పుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొందరు అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. నేడు మొత్తం లోక్‌సభ స్థానాలకు సంబంధించిన ఫైనల్ లిస్ట్‌ను విడుదల చేసింది. అభ్యర్థుల విషయానికి వస్తే 17 మందిలో ఓసి.. 06, బీసీ.. 06, ఎస్సీ.. 03, ఎస్టీలు ఇద్దరు ఉన్నారు. మొత్తంగా ఓసీ, బీసీలకు అధిక సంఖ్యలో సీట్లను కేటాయించారు.



### బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా..

1). ఖమ్మం - నామా నాగేశ్వర్ రావు (ఓసీ)
2). మహబూబాబాద్ (ఎస్టీ) - మాలోత్ కవిత
3). కరీంనగర్ - బోయినిపల్లి వినోద్ కుమార్ (ఓసీ)
4).పెద్దపల్లి(ఎస్ .సి ) -కొప్పుల ఈశ్వర
5). మహబూబ్ నగర్ -మన్నె శ్రీనివాస్ రెడ్డి (ఓసీ)
6). చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్ (బీసీ)
7). వరంగల్ (ఎస్ .సి )-డాక్టర్ కడియం కావ్య
8). నిజామాబాద్ -బాజి రెడ్డి గోవర్ధన్ (బీసీ)
9). జహీరాబాద్ -గాలి అనిల్ కుమార్ (బీసీ)
10). ఆదిలాబాద్(ఎస్టీ ) -ఆత్రం సక్కు ( ఆదివాసీ)
11). మల్కాజ్ గిరి -రాగిడి లక్ష్మా రెడ్డి (ఓసీ)
12). మెదక్ -పి .వెంకట్రామి రెడ్డి (ఓసీ)
13). నాగర్ కర్నూల్ (ఎస్సీ )-ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్.
14). సికింద్రాబాద్ - తీగుళ్ల పద్మారావు గౌడ్ ( బీసీ)
15). భువనగిరి - క్యామ మల్లేశ్ (బీసీ)
16). నల్గొండ - కంచర్ల కృష్ణారెడ్డి (ఓసీ)
17). హైదరాబాద్ - గడ్డం శ్రీనివాస్ యాదవ్ ( బీసీ)

కాగా.. ఈ అభ్యర్థుల్లో అందరూ ఊహించని వారే. వాస్తవానికి మల్కాజిగిరితో పాటు మిగిలిన మూడు స్థానాలకు టికెట్ తమకే కావాలంటూ చాలా మందే బీఆర్ఎస్ మంతనాలు జరిపారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా తన కుమారుడికి టికెట్ ఇప్పించుకోవాలని విశ్వప్రయత్నాలే చేశారు. సీన్ కట్ చేస్తే.. టికెట్ రాకపోగా ఊహించని వ్యక్తికి టికెట్ దక్కింది. ఇక చేవెళ్ల విషయంలోనూ అంతే.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన కాసానికి టికెట్ దక్కింది. ఇక్కడ్నుంచి సిట్టింగ్ ఎంపీకే టికెట్ ఇస్తారని నిన్న, మొన్నటి వరకూ ప్రచారం జరిగింది. ఇక మెదక్ నుంచి అయితే.. చాలా పేర్లే తెరపైకి వచ్చినప్పటికీ సీనియర్ నేత వెంకట్రామీరెడ్డిని టికెట్ వరించింది. ఇక అనిల్ కుమార్ కూడా అంతే. మొత్తానికి చూస్తే..ఈ నలుగురు అభ్యర్థులూ ఊహించని వారే..

# గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ విచారణ ముమ్మరం

**జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై..**
**నకిలీ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు సృష్టించిన వైనం.. సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి**
**మూడో రోజు ఏసీబీ విచారణ ప్రారంభం**


**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ విచారణ ముమ్మరంగా సాగుతోంది. సోమవారం ఉదయం బంజారాహిల్స్ ఏసీబీ ప్రధాన కార్యాలయంలో మూడో రోజు విచారణ ప్రారంభమైంది. జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను మూడో రోజు ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.గొర్రెల స్కామ్‌కు సంబంధించి ఇద్దరి స్టేట్మెంట్‌ను అధికారులు రికార్డ్ చేశారు. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖలోని మరికొందరి పాత్రపైనా ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రైవేట్ కాంట్రాక్టర్ మొయిదుద్దీన్‌కు.. నిందితులకు గల సంబంధాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.సుమారు రెండు కోట్ల పది లక్షల రూపాయలను బినామీ ఖాతాల్లోకి దారి



మళ్లించినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు.మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది.కాగా..గత ప్రభుత్వంలో వివిధ శాఖలు, పథకాల్లో జరిగిన అవినీతిపై రేవంత్ సర్కార్ దృష్టి సారించిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా గొర్రెల పంపిణీ పథకంలోనూ భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది.జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు సృష్టించి.. సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారు. ఈ స్కామ్ ఈ ఇద్దరు అధికారులు కీలక పాత్ర పోషించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అంతకుముందు కూడా పలువురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే..

# రుణ మాఫీపై ప్రభుత్వం తక్షణం ప్రకటన చేయాలి

(మొదటి పేజి తరువాయి)
హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిన్న(ఆదివారం) తాను దేవరుప్పుల మండలం లక్ష్మి భాయి తండాకు వెళ్లానని.. అక్కడ ఉన్న రైతుల కళ్లలో కన్నీళ్లను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. ఓ రైతు నాలుగు బోర్లు, మరో రైతు ఆరు బోర్లు వేసినా పడలేదని రైతులు ఆవేదనగా చెప్పారని అన్నారు.
రైతుల పరిస్థితి అలా ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉంటే దృష్టి మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం చిల్లర ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. సీఎం రేవంత్‌కు.. వివిధ పార్టీల్లోని నేతలను తన పార్టీలో చేర్చుకోవడంపై ఉన్న దృష్టి.. రైతు సమస్యల పరిష్కారం మీద లేదని చెప్పారు.
మరోవైపు రైతులు అప్పులు కట్టాలని బ్యాంక్ అధికారులు లీగల్ నోటీసులు ఇస్తున్నాయని చెప్పారు. బకాయిలు కడతారా లేదా..? అని బ్యాకు అధికారులు రైతులను బెదిరిస్తున్నారని అన్నారు. గత ఏడాది డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి హామీ ఏమైంది..? అని ప్రశ్నించారు.రేవంత్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని విరుచుకుపడ్డారు. రైతులకు ఇచ్చినా నాలుగు హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఏ మొహం పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు




అడుగుతారని నిలదీశారు. సీఎం రేవంత్ ప్రతిపక్ష నేతల ఇళ్లకు వెళ్లి బతిమాలి కండువాలు కప్పుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు పంట పొలాలకు వెళ్లాలని కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. ఏ గ్రామంలో ఎంత నష్టం జరిగిందో వివరాలు కేంద్ర కార్యాలయానికి పంపించాలనీ కోరారు.బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు చేరికల మీద దృష్టి పెడుతున్నాయన్నారు. రైతుల కన్నీళ్ల చారికలపై దృష్టి పెట్టాలని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తుల సహాయానికి ఎన్నికల కోడ్ అడ్డురాదని చెప్పారు. రూ. రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులు ఎవరూ బ్యాంక్ అప్పులు కట్టొద్దని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. రైతు రుణమాఫీ జరిగే వరకు పోరాడుతామన్నారు. రేవంత్ ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. వడ్లకు రూ.500బోనస్ ఇచ్చేదాకా ప్రభుత్వం వెంట పడతామని వార్నింగ్ ఇచ్చారు.

### ధరణిలో లోపాలు ఎందుకు సరిచేయలేదు: పల్లా రాజేశ్వర్ రెడ్డి.

రెవెన్యూ అధికారులు విచ్చల విడిగా రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ధరణిలో లోపాలు ఉంటే ఇప్పటి వరకు ఎందుకు సరి చేయలేదని ప్రశ్నించారు. పట్టాలు కావాల్సిన రైతులకు పట్టా చేయకుండా రెవెన్యూ అధికారుల ద్వారా వేధిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఉసురు పోసుకోవద్దని పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పారు.
రేవంత్ ప్రభుత్వానికి రైతుల పట్ల పట్టింపు లేదు: దేశపతి శ్రీనివాస్ తెలంగాణ అనేది వాస్తవమని.. తెలంగాణ సెంటిమెంట్ కానే కాదని బీఆర్ఎస్ నేత దేశపతి శ్రీనివాస్ అన్నారు. సెంటిమెంట్ అనే వారిని మెంటల్ అంటారని..రేవంత్ ప్రభుత్వానికి రైతుల పట్ల పట్టింపు లేదని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు.

# కేజ్రీవాల్ కు మరిన్ని చిక్కులు..

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను కొత్త సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేజ్రీవాల్ పై పంజాబ్ వేర్పాటువాద నేత గురుపత్వంత్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. ఖలిస్థానీ గ్రూపుల నుంచి 2014 - 2022 మధ్యకాలంలో ఆమ్ ఆద్మీ పార్టీ రూ. 133.54 కోట్ల నిధులను స్వీకరించిందని ఆయన తెలిపారు. తమకు ఆర్థికసాయం చేస్తే జైల్లో ఉన్న టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ఆఫర్ ఇచ్చారని చెప్పారు. 1993లో జరిగిన ఢిల్లీ బాంబు పేలుళ్లలో దేవీందర్ పాల్ ఉన్నారు. ఈ పేలుళ్లలో తొమ్మిది మంది చనిపోగా... మరో 31 మంది గాయపడ్డారు.
గరుపత్వంత్ సింగ్ కు అమెరికా, కెనడాలకు చెందిన ద్వంద్వ పౌరసత్వం ఉంది. ఖలిస్థానీ ఉద్యమ నేతగా ఆయన కీలక పాత్రను పోషిస్తున్నారు. 2014లో న్యూయార్క్ లోని రిచ్ మండ్ హిల్ లో కేజ్రీవాల్, ఖలిస్థానీ అనుకూలవాదుల మీటింగ్ జరిగిందని గురుపత్వంత్ తెలిపారు. ఆర్థికసాయం చేస్తే... దీనికి బదులుగా దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ప్రామిస్ చేశారని చెప్పారు. కేజ్రీవాల్ పై గురుపత్వంత్ ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. జనవరిలో ఆయన మాట్లాడుతూ... అమెరికా, కెనడాలో ఉన్న ఖలిస్థానీ మద్దతుదారుల నుంచి కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ 6 మిలియన్ డాలర్ల విరాళాలను అందుకున్నారని ఆరోపించారు.

# డ్రగ్ పార్శిళ్ల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దు..

(మొదటి పేజి తరువాయి)
ఈ తరహాలో మోసాలకు గురైతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని సజ్జనార్ సూచించారు. పలువురు బాధితులు తనను వ్యక్తిగతంగా కలిసి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారని, అందుకే ఇలాంటి ఘటనల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన ఉన్నత విద్యావంతులు కూడా మోసపోవడం బాధాకరమని సజ్జనార్ విచారం వ్యక్తం చేశారు.
ఈ తరహాలో ఇటీవల ఐఐటీ హైదరాబాద్ పీహెచ్‌డీ స్కాలర్ ఒకరికి ఫోన్ కాల్ చేసి రూ.30 లక్షలు దోచేశారని సజ్జనార్ వెల్లడించారు. ఉగ్రవాద స్లీపర్ సెల్స్‌తో కుటుంబానికి ప్రాణహాని ఉందని స్కాలర్‌ని నమ్మించారని, హౌజ్ అరెస్ట్ చేస్తున్నామంటూ చెప్పి 6 రోజులు ఇంట్లోంచి బయటకు రాకుండా చేశారని, చివరికి ఇదంతా మోసమని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారని సజ్జనార్ వివరించారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో కాల్స్ చేస్తూ డ్రగ్స్, తీవ్రవాదులతో బ్యాంక్ లావాదేవీలు చేశారంటూ బెదిరించి కోట్ల రూపాయల మేర కుచ్చుటోపీ పెడుతున్నారని ఆయన హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై సమీక్ష..

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
హైదరాబాద్, : యాసంగ వరి కోతలు మొదలు కావడంతో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. ఇప్పటికే పలు జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఏప్రిల్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది.ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లు ఏ మేరకు వచ్చాయన్న అంశంపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ధాన్యం కొనుగోళ్లు రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బంధీగా జరిగేలా ముందుగానే చేయాల్సిన ఏర్పాట్లు ఏ మేరకు వచ్చాయో సమీక్షించనున్నారు.ఈ యాసంగి సీజన్‌లో 121 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడివస్తుందని పౌరసరఫరాలశాఖ అంచానా వేసింది. ఇందులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని చెబుతోంది. ఈ నేపథ్యంలో 7500 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పౌరసరఫరాలశాఖా ఆదేశించింది. ఇప్పటికే వరికోతలు మొదలైన నేపథ్యంలో మంగళవారం నాటి వీడియో కాన్ఫరెన్స్‌లో కొనుగోలు కేంద్రాల తెరిచే తేదీపైమరింత స్పష్టత రానుంది.

# కేసీఆర్ ప్రచార శంఖరావం

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీని పునరాలోచనలో పడేశాయి. గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కానీ, సంక్షేమ పథకాలు కానీ.. ప్రజలు ఎందుకు ఓన్ చేసుకోలేదన్న ఆలోచన అందరిలో వచ్చింది. అయితే.. పలు వేదికల మీద పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ ఆత్మవిమర్శలను ఆవిష్కరించారు. తాము ప్రజల్లోకి వెళ్లకపోవడం వల్లనే కొంత డ్యామేజీ జరిగిందన్నది గుర్తించామని స్పష్టం చేశారు. అయితే.. ఇక మీదట అలాంటి పొరపాట్లకు తావులేకుండా నిత్యం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. అందులో లోక్‌సభ ఎన్నికల వేళ గులాబీ దళపతి కేసీఆర్ పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఎక్కువ స్థానాలు గెలవాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికోసం ఉగాది తర్వాత ముహూర్తం ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఊరూర ప్రచారం.. కార్నర్ మీటింగ్‌లు పెడుతూనే.. ఎక్కడికక్కడ సెకండరీ కేడర్‌కు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాలని అధినేత ఆలోచిస్తున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్రంలో అధికారం చేజారడంతో కేడర్‌లో స్థైర్యం దెబ్బతిన్న వేళ.. నేతలంతా ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. దీంతో గులాబీ బాస్.. తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని సర్వే ఫలితాలు చెబుతుండడంతో అధినేత స్వయంగా రంగంలోకి దిగుతున్నట్టు తెలుస్తోంది. శ్రేణులలో ధైర్యం నింపేందుకు, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి తమ సత్తా చాటేందుకు కేసీఆర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లిపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి శరణ్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు తనను అక్రమంగా నిర్బంధించి తన సమీప బంధువు విజయ్ పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజులపాటు తనను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా... రూ.50 లక్షలు ఇవ్వాలంటూ తన కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపించారు. దీంతో తన స్నేహితుడు రూ.50 లక్షలు వీరికి అందజేశారని, అనంతరం తనను వదిలిపెట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేశానని, అయితే ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు తన వద్దకు పోలీసులను పంపి బెదిరించడంతో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నానని వివరించారు. ఆగస్ట్ 21,2023న తాను ఆఫీస్‌కు వెళ్తుండగా సివిల్ దుస్తుల్లో కొందరు వ్యక్తులు తనను అడ్డగించి తాము పోలీసులమని చెప్పి సీసీఎస్‌కు తీసుకెళ్లారని వివరించారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు,డీసీసీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి కొట్టారని ఫిర్యాదులో ఆయన వివరించారు. పలువురి నుంచి అక్రమంగా నగదు డిపాజిట్లు సేకరించినట్లు తనపై ఏసీపీ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేస్తానంటూ బెదిరించారని ఈ సందర్భంగా వివరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని వ్యాపారి శరణ్ చౌదరి కోరారు.

## నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)**(షాద్ నగర్): షాద్ నగర్ లో ఉన్న టీ.ఎస్.బ్ల్యూ.ఆర్.డి.సి కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.బీకాం కంప్యూటర్స్,బిఎస్సి లో అన్ని రకాల గ్రూపులకు ఇంటర్ పాస్ అయిన వారు,2024 ఎంట్రన్స్ రాసిన వారు అర్హులని ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీమతి విద్యుల్లత, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సుజాత తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీగా ఏప్రిల్ 12 ను సూచించారు.

## మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి హెూలీ పండగ సందర్భంగా కలిసి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.





**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)**(మహేశ్వరం):హెూలీ పండగ సందర్భంగా మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మీర్పేట్ లోనే క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి ని కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డిమాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకువచ్చేలాగా అందరం కష్టపడి పని చేయాలని కోరారు.

## లోక్‌సభ ఎన్నికల్లో వీరప్పన్ కూతురు పోటీ






**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** కిడ్నాపర్,ఏనుగుల వేటగాడు,చందనం స్మగ్లర్ వీరప్పన్ కూతురు 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.బెంగళూరులో లా డిగ్రీ పూర్తి చేసిన న్యాయవాది విద్యా వీరప్పన్,నామ్ తమిజార్ కట్చి (ఎన్ టి కే) తరపున కృష్ణగిరి లోక్‌సభ స్థానానికి పోటీ చేయనున్నారు.విద్యా 2020 లో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఇప్పుడు ఎన్ టి కే కి మారారు.

## నాగార్జున కొంద సందర్శించిన వియత్నాం మీడియా నిపుణులు



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** వియత్నాం నుండి వచ్చిన 26 మంది మీడియా ప్రొఫెషనల్స్ నాగార్జున కొందను సందర్శించారు. వీరు జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ పై హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్నారు. ఈ ప్రతినిధి బృందం ఆదివారం దక్షిణ భారతదేశంలోని అత్యంత ధనిక బౌద్ధ అభ్యాస కేంద్రాలలో ఒకటిగా ఉన్న నాగార్జున కొండను సందర్శించింది. ఇండియన్ టెక్నికల్, ఎకనామిక్ కోఆపరేషన్ (ఐటిఈసి) కార్యక్రమం కింద భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ శిక్షణా కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసింది. మీడియా నిపుణులు ఎఎస్ఐ మ్యూజియాన్ని సందర్శించి బుద్ధ స్థూపాలు, సంబంధిత కథనాల సేకరణను చూసి మైమరచిపోయారు. బుద్ధుని విగ్రహానికి పూజలు చేశారు.బుద్దవనం ప్రాజెక్టును కూడా మీడియా నిపుణులు సందర్శించారు. ప్రముఖ బౌద్ధ సన్యాసి, పండితుడు ఆచార్య నాగార్జునకు సంబంధించిన వీడియోలను వీక్షించారు. వారక్కడ ప్రార్థనలు చేసి, వారి వృత్తిపరమైన, వ్యక్తిగత శ్రేయస్సు కోసం ఆచార్య నాగార్జున ఆశీర్వాదం కోరారు. బుద్ధుడు, ఆచార్య నాగార్జున జన్మస్థలం గురించి వారి తల్లిదండ్రుల నుంచి విన్నామని మీడియా నిపుణులు పేర్కొన్నారు. 'నాగార్జున కొండ, ఎఎస్ఐ మ్యూజియం, బుద్ధవనం ప్రాజెక్ట్‌లను సందర్శించడం అనేది విదేశాంగ మంత్రిత్వ శాఖ ఐటిఈసి విభాగం, డైరెక్టర్ జనరల్, డాక్టర్ ఎంసిఆర్ హెచ్ఆర్‌డి ఇన్స్టిట్యూట్ ద్వారా మాకు జీవితంలో ఒక్కసారి మాత్రమే లభించే అవకాశం' అని ఆ ప్రతినిధి బృందం పేర్కొంది.

# మహిళలపై దాడి హేయమైన చర్య : కిషన్ రెడ్డి




**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** చెంగిచర్ల ఘటనలో గాయపడ్డ పలువురు మహిళలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పరామర్శించారు.చెంగిచర్లలో ఆదివారం హెూలీ వేడుకలు జరుకుంటున్న వారిపై ఓ వర్గం గూండాలు దాడికి పాల్పడి విచక్షణారహితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని ఫైరయ్యారు. గాయ పడ్డ గిరిజన మహిళలు నివాసిస్తున్న ప్రాంతాన్ని సోమవారం ఆయన సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ సంబురాలు జరుపుకుంటున్న వారిపై ఓ వర్గం గూండాలు అకారణంగా దాడులు చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా హిందూ మహిళలపై ఏకపక్షంగా జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు.పోలీసులు చట్టపరిధిలో పని చేయకుండా తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, బాధితులపైనే ఒత్తిడి తేస్తూ వారిపైనే కేసులు నమోదు చేసే విదంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీస్‌స్టేషన్‌లోనే గూండాలు మహిళలపై దాడులు చేస్తున్నా వారించకుండా వారిపై కేసులు నమోదు చేయకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. చెంగిచర్ల కబేళా గూండాలకు, అరాచకశక్తులకు అడ్డాగా మారిందని, ఈ దాడుల వెనక ఉన్నది కూడా స్లాటర్ హౌజ్ మాఫియా అని ఆరోపించారు. ఈ మాఫియా నేర సామ్రాజ్యాన్ని కూల్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కబేళా పూర్తిగా నిబందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా జంతువుల వద కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పేదలైన బాధిత మహిళలపై పోలీసులు వివక్షతో వ్యవహరిస్తున్నారని, రాజకీయ నాయకుల అండలేదని, పేదలనే వివక్షతో కేసును నీరుగార్చాలని చూస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు బాధితులకు అండగా ఉండి వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలని కిషన్ రెడ్డి ఆదేశించారు. చెంగిచర్ల డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా అర్హులైన స్థానికులకు ఇవ్వకుండా మాఫియా చేతిలో పెట్టారని ఆయన ఆరోపించారు. వెంటనే వారందరినీ ఖాళీ చేయించాల్సి అవసరం ఉందన్నారు. మహిళలపై దాడులకు భాధ్యులపై ట్రైబల్ అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 24 గంటల్లో పోలీసులు నిందితులపై కేసులను నమోదు చేయకుంటే ఖబర్ధార్ అంటూ హెచ్చరించారు. కిషన్ రెడ్డి వెంట మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించాలి!

### మహబూబ్‌నగర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కేటీఆర్‌గోవా క్యాంపులో వారితో సమావేశం



మహబూబ్‌నగర్ **మార్చి 25(జర్నలిస్ట్ వార్త)**: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించాలని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు.
28న ఉప ఎన్నిక జరగనున్న దృష్ట్యా భారాసకు చెందిన కౌన్సిలర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను గోవాలోని క్యాంపునకు తరలించారు. సోమవారం శిబిరం వద్ద ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలవారీగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కేటీఆర్ సమావేశమై దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికలో గెలుపు 14 మంది ఎమ్మెల్యేలతో సమానమని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.అధికార పార్టీ ప్రలోభాలకు లొంగొద్దని చెప్పినట్లు సమాచారం. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపైనా ప్రభావం చూపుతుందని వెల్లడించినట్లు తెలిసింది. భారాసకు మంచి రోజులొస్తాయని.. పార్టీకి అండగాఉన్న వారందరికీ ప్రాధాన్యం ఉంటుందని భరోసా ఇచ్చినట్లు సమాచారం. సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హోలీ పండుగ సందర్భంగా చిన్నారుల సంబురాలు..



# 'గ్యారంటీ'ల స్ఫూర్తితో మ్యానిఫెస్టో!

### లోక్‌సభ ఎన్నికలకు కర్ణాటక, తెలంగాణ మోడల్ హామీలు..

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:**
కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్యారంటీ హామీలతో మ్యానిఫెస్టోలు విడుదల చేసి విజయం సాధించిన విధానాన్నే పార్లమెంటు ఎన్నికల్లో దేశమంతా అమలుచేయాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాన్ని రచిస్తోంది.కర్ణాటక, తెలంగాణ మోడల్ హామీలపై దృష్టిపెట్టిన అధిష్ఠానం.. ఈ రెండు రాష్ట్రాల్లో విజయవంతమైన గ్యారంటీలతో 'పాంచ్ న్యాయ్' పేరుతో సార్వత్రిక ఎన్నికల బరిలోకి దిగుతోందని పార్టీ వర్గాలు తెలిపాయి. మహిళలు, రైతులు, యువత ఓట్లను ఆకట్టుకునేలా 'ఐదు న్యాయా'లతో కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఉండనుంది. వీటి కింద మొత్తం 25 గ్యారంటీ హామీలు ఉండనున్నాయి.
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన మహాలక్ష్మి పథకం మహిళల సాధికారతకు కొత్త బాటలు వేసిందని పార్టీ అధిష్ఠానానికి పీసీసీ నివేదించింది. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు కొత్త ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఇంటింటికీ ఆర్థిక బాసటనిస్తున్నాయని తెలిపింది. ఇదే స్ఫూర్తితో దేశంలోని ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే హామీని కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో గ్యారంటీ హామీగా ఇవ్వబోతోంది.
తెలంగాణలో బీసీ కులగణనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ వర్గాల జనాభాను ఆకట్టుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదే తరహాలో దేశమంతటా కులగణన కాంగ్రెస్ ఈ ఎన్నికల ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అధికారంలోకి రాగానే దేశమంతా అమలు చేస్తామని పార్టీ హామీ ఇస్తుండటం గమనార్హం. వచ్చే నెల మొదటివారంలో హైదరాబాద్ శివారు తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించనున్న భారీ ప్రచార సభలో జాతీయ స్థాయిలో అమలుచేసే గ్యారంటీ హామీలతో మ్యానిఫెస్టోను జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీలు విడుదల చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# విమాన తయారీ దిగ్గజం బోయింగ్‌లో కీలక పరిణామం.. సీఈఓ రాజీనామా!

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** అమెరికాలోని విమాన తయారీ దిగ్గజ సంస్థ బోయింగ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) డేవ్ కాల్హౌన్ తన పదవికి రాజీనామా చేశారు. 2024 చివరి నాటికి ఆయన తన పదవి నుంచి వైదొలుగుతారని బోయింగ్ కంపెనీ తాజాగా ప్రకటించింది. కాగా, ఈ ఏడాది జనవరిలో ఆ సంస్థకు చెందిన 737 మ్యాక్స్ విమానం డోర్ ఊడిపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి బోయింగ్ కంపెనీ విమర్శలు ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకోవడం ఇప్పుడు చర్చకు దారితీసింది. అలాగే బోయింగ్ సీఈఓతో పాటు కమర్షియల్ విమానాల విభాగం అధ్యక్షుడు, సీఈఓ స్టాన్ డీల్ కూడా త్వరలో పదవీ విరమణ చేయనున్నారని వెల్లడించింది. ఆయన స్థానంలో



స్టెఫానీ పోప్ బాధ్యతలు చేపడతారని స్పష్టం చేసింది. అంతేగాక బోర్డు ఛైర్మన్‌గా స్టీవ్ మోలెన్‌కోఫ్ ఉంటారని కంపెనీ తెలియజేసింది. ఇక బోయింగ్ విమాన కంపెనీకి 737 మ్యాక్స్ విమానాలు కళంకాన్ని తెచ్చిపెట్టిన సంగతి తెలిసిందే. గతంలో ఇండోనేషియా, ఇథియోపియాల్లో రెండు బోయింగ్-737 మ్యాక్స్ విమానాలు కూలి 346 మంది చనిపోవడం జరిగింది. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఏడాదిన్నరకు పైగా ఈ రకం విమానాలను పూర్తిగా పక్కన పెట్టాల్సి వచ్చింది. ఇక 2024 జనవరి 5వ తేదీన అలాస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 16 వేల అడుగుల ఎత్తులో ఉండగా డోర్ ఊడిపోయింది. ఈ ఘటన నేపథ్యంలో సంస్థపై నియంత్రణ సంస్థల నిఘా మరింత కఠినతరంగా మారింది. నాణ్యత, భద్రత విషయంలో సోదాలు తీవ్రతరం కావడంతో ఉత్పత్తి కూడా నిలిచిపోయింది.

ఇటీవల యూఎస్‌లో జరిగిన విమాన కంపెనీల సీఈఓల భేటీలోనూ ఈ అంశం ప్రస్తావనకు రావడం, కంపెనీతో పాటు సీఈఓపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తాను కఠిన నిర్ణయం తీసుకున్నట్లు డేవ్ కాల్హౌన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొనడం జరిగింది.

# తొలిసారిగా రైల్వే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్..

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** .: దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. ఇందులో 15లక్షల మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు. వీరుకాక మరో 8లక్షల మందికి పైగా తాత్కాలిక కార్మికులున్నారు. రైల్వేను అత్యవసర వ్యవస్థగా పరిగణిస్తారు. దీర్ఘకాలంగా రైల్వే ఉద్యోగులు తమకూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కావాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరుతున్నారు. కాగా ప్రస్తుత ఎన్నికల సమయంలో వీరికి ఆ అవకాశం దక్కింది.

ఎన్నికల్లో ప్రతి ఓటు చాలా కీలకం. ఒక్క ఓటే జయాపజయాల్ని తలక్రిందులు చేసిన సందర్భాలున్నాయి. భారతీయ పౌరులందరికీ ఓటు వినియోగించుకోవడం హక్కే కాదు.. బాధ్యత కూడా. అయితే కొన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికెళ్ళి ఓటేయడం కుదరదు. అలాంటివారి కోసం ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఇప్పటివరకు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితోపాటు కొన్ని అత్యవసర విభాగాలకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌ను అనుమతించారు. కానీ ఈసారి ఏకంగా 33 అత్యవసర సేవా విభాగాల్లో పనిచేస్తున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సదుపాయాన్ని కమిషన్ అందుబాటులోకి తెచ్చింది. అలాగే జిల్లాల వారీగా పోస్టల్ బ్యాలెట్‌ల జారీకి సంబంధించి నోడల్ అధికారుల్ని నియమించాలని కూడా రిటర్నింగ్ అధికారుల్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి 12బి ఫారాలను అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారు. పోస్టల్ బ్యాలెట్ అవసరమైన ఉద్యోగులు తమ ఓటరు నమోదు కార్డుతో పాటు ఉద్యోగానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందించాలి. వారికి 12డి, 13ఎ, 13బి, 13సి, 13డి కవర్లను రిటర్నింగ్ సిబ్బంది అందిస్తారు. వాటిలోని సూచనల్ని ముందుగా క్షుణ్ణంగా చదవాలి. వాటిని అవగాహన చేసుకోవాలి. అనంతరం 13ఎ కవర్‌లో ఉండే డిక్లరేషన్ ఫారం పై ఓటరు సంతకం చేయాలి.




దానిపై గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించాలి. దానిపై బ్యాలెట్ నెంబర్, సీరియల్ నెంబర్లు వేసి ఆ డిక్లరేషన్ ఫారాన్ని తిరిగి అదే కవర్లో పెట్టి అతికించాలి. 13బి కవర్లో నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీల పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్ ఉంటుంది. సాధారణ ఈవీఎమ్ లేదా బ్యాలెట్‌ల తరహాలో ఇందులో గుర్తులుండవు. పేర్లు పార్టీలు మాత్రమే నమోదు చేస్తారు. ఓటేయాలనుకున్న అభ్యర్థి ఎదురుగా స్కెచ్ పెన్‌తో రైట్ గుర్తును మాత్రమే నమోదుచేయాలి. ఒకరికి మించి టిక్ పెట్టినా, అస్పష్టంగా మార్క్ వేసినా ఆ ఓటును చెల్లనిదిగా పరిగణిస్తారు. టిక్ పెట్టిన అనంతరం ఆ బ్యాలెట్‌ను 13బి కవర్‌లో పెట్టి అతికించాలి. ఆ కవర్‌పై బ్యాలెట్ పేపర్ సీరియల్ వేయాలి. అనంతరం 13ఎ, 13బి కవర్లను 13సి కవర్లో పెట్టి అతికించాలి. దీన్ని 13డి కవర్లో పెట్టి సంబంధిత రిటర్నింగ్ అధికారి చిరునామా రాసి పోస్టల్ ద్వారా లేదా ఓట్ల లెక్కింపు తేదీలోగా రిటర్నింగ్ అధికారికి అందించాలి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం డ్రాప్ బాక్స్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఈసారి ప్రయాణీకుల రైళ్ళు, గూడ్స్ రైల్వే, మెట్రో, ఇతర ప్రభుత్వ రవాణా సేవలు, విద్యుత్, బీఎస్ఎన్ఎల్, పోస్టల్, దూరదర్శన్, ఆకాశవాణి, రాష్ట్రప్రభుత్వ అధీనంలోని పాలసరఫరా సంస్థలు, వైద్య, ఆరోగ్య శాఖల ఉద్యోగులు, విమానయానం, రోడ్డు రవాణా సంస్థ, అగ్నిమాపక సేవలు, పోలీస్, అంబులెన్స్, షిప్పింగ్, జైళ్ళు, ఎక్సైజ్, వాటర్ అథారిటీ, ట్రజరీ సేవలు, అటవీశాఖ, పౌరరక్షణ, హెూమ్‌గార్డులు, ఆహార పౌరసరఫరాలు, ఇంధనం, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, పీడబ్ల్యూడీ, నేషనల్ ఇన్ఫార్మాటిక్స్ సెంటర్లు పౌర సంబంధాల శాఖతో పాటు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, పోలింగ్ రోజున ఎన్నికల కమిషన్ అధీకృత మీడియా ప్రతినిధులకు కూడా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే సదుపాయం కమిషన్ కల్పించింది.

తెలుగురాష్ట్రాల్లో సుమారు 90వేల మంది రైల్వే ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 40వేల మంది అత్యవసర సేవల్లో ఉంటారు. లోకో పైలెట్లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, గార్డులు, టీటీఈ వంటి రన్నింగ్ స్టాఫ్‌తో పాటు స్టేషన్ మాస్టర్లు, సిగ్నలింగ్ వ్యవస్థ ఉద్యోగులున్నారు. వీరంతా పోలింగ్ రోజున బూత్‌కెళ్ళి ఓటేసే పరిస్థితి ఉండదు. ఇప్పటివర కు వీరిలో అత్యధికులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారు. కాగా కమిషన్ నిర్ణయంతో వీరంతా ఈ సారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ రాజ్యాంగ బద్ద హక్కు వినియోగానికి అవకాశం కలిగింది.

# తన పార్టీని బీజేపీలో విలీనం చేసిన గాలి జనార్దన్ రెడ్డి

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** లోక్ సభ ఎన్నికలకు ముందు కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి తన సొంత గూడు బీజేపీలోకి చేరారు. తన పార్టీ కల్యాణ రాజ్య ప్రగతి పక్ష (కేఆర్పీపీ)ని బీజేపీలో విలీనం చేశారు. మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప సమక్షంలో తన పార్టీని బీజేపీలో కలిపారు. ఆయనతో పాటు ఆయన భార్య కూడా బీజేపీ కండువా కప్పుకున్నారు.



ఈ సందర్భంగా గాలి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... తన పార్టీని బీజేపీలో విలీనం చేశానని, బీజేపీలో చేరానని తెలిపారు. నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు ఒక బీజేపీ కార్యకర్తగా తాను పని చేస్తానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండానే తాను బీజేపీలో చేరానని, తనకు ఎలాంటి పదవులు అవసరం లేదని అన్నారు. యడియూరప్ప మాట్లాడుతూ... గాలి జనార్దన్ రెడ్డి, ఆయన భార్య బీజేపీలో చేరారని... ఆయన ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. గాలి చేరిక బీజేపీని మరింత బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మొత్తం 28 లోక్ సభ స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల

**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థుల ఆరో జాబితాను కాంగ్రెస్ సోమవారం విడుదల చేసింది. ఈ జాబితాలో ఐదుగురు ఎంపీ అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఇందులో తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరిగింది. ఇక ఇప్పటివరకు విడుదల చేసిన ఆరు జాబితాలలో కలిపి కాంగ్రెస్ మొత్తం 190 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.



ఇందులో భాగంగా తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను తొమ్మిది స్థానాలకే అభ్యర్థులను ప్రకటించింది. మరో 8 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. కాగా, మార్చి 27న కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశంలో తెలంగాణలోని మిగతా 8 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం.

# అరుణాచల్ ప్రదేశ్ మాదే...

## చైనా నోట ఇవాళ కూడా అదే మాట!



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)హైదరాబాద్:** అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ చైనాలో అంతర్భాగమేనని డ్రాగన్ దేశం ఎప్పటినుంచో మొండి వాదన చేస్తోంది. ఇప్పటికీ ఆ బాణీలో మార్పు లేకపోగా, ఇవాళ కూడా అదే మాట చెప్పింది. భారత్ ఆక్రమించకముందు అరుణాచల్ ప్రదేశ్ చైనా భూభాగంలో కలిసి ఉండేదని జిన్ పింగ్ ప్రభుత్వం ఇవాళ ఓ ప్రకటన చేసింది. అరుణాలప్రదేశ్ పై చైనా వాదనలు ఇప్పటికీ అసంబద్ధంగా, హాస్యాస్పదంగా ఉన్నాయని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ శనివారం నాడు వ్యాఖ్యానించారు. చైనా ఇలా చెబుతుండడం కొత్తేమీ కాదని అన్నారు.

ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ నేడు ఓ ప్రకటనలో స్పందించారు. భారత్, చైనా మధ్య సరిహద్దు ఇప్పటికీ స్థిరత్వాన్ని పొందలేకపోయిందని తెలిపారు. ఝాంగ్ నాన్ (అరుణాచల్ ప్రదేశ్ కు చైనా పెట్టుకున్న పేరు) లో చైనా గతంలో ప్రాబల్యం కలిగి ఉండేదని వివరించారు. ఝాంగ్ నాన్ ప్రాంతం చైనాదే అనడంలో ఎలాంటి వివాదాలకు తావులేదని లిన్ జియాన్ పేర్కొన్నారు.

అరుణాచల్ ప్రదేశ్ గా పిలుచుకుంటున్న ఆ ప్రాంతాన్ని భారత్ 1987లో ఏర్పాటు చేసిందని వెల్లడించారు. అయితే, భారత్ చర్యలను నిరసిస్తూ తాము స్పష్టమైన ప్రకటనలు చేశామని చెప్పారు. ఆక్రమించినంత మాత్రాన ఝాంగ్ నాన్ భారత్ సొంతం కాదని, చైనా వాస్తవ భౌగోళిక స్థితిలో ఎలాంటి మార్పు లేదని విషయాన్ని నొక్కి చెప్పామని లిన్ జియాన్ స్పష్టం చేశారు.

# జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘన విజయం



**మార్చి 25(జర్నలిస్ట్ వార్త)** దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష విద్యార్థుల కూటమి అఖండ విజయం సాధించింది.

నాలుగేళ్ల విరామం తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి పదవులన్నింటినీ ఈ కూటమి సొంతం చేసుకుంది. ఆరెస్సెస్ అనుబంధ ఏబీవీపీ పరాజయం పాలైంది. వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఏ, డీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఒక కూటమిగా పోటీ చేశాయి. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఫలితాలు వెలువడ్డాయి.

అధ్యక్షుడిగా గెలుపొందిన ధనంజయ్(ఏఐఎస్ఏ) బిహార్‌లోని గయా ప్రాంతానికి చెందిన వారు. 1996-97లో బత్తిలాల్ బైరవ తర్వాత ఆ పదవికి ఎన్నికైన తొలి దళిత విద్యార్థి ధనంజయ్. ఉపాధ్యక్షుడిగా అవిజిత్ ఘోష్(ఎస్ఎఫ్ఐ) ఎన్నికయ్యారు. వామపక్ష విద్యార్థి కూటమి బలపరిచిన ప్రియాన్షి ఆర్య(బిర్సా అంబేడ్కర్ ఫులే విద్యార్థి సంఘం)...ప్రధాన కార్యదర్శి పదవిని, మహమ్మద్ సాజిద్...సంయుక్త కార్యదర్శి పదవిని గెలుచుకున్నారు.

# చరణ్ సుకుమార్ భారీ చిత్రం!



'రంగా రంగా రంగస్థలాన' అంటూ తెలుగు సినిమా చరిత్రలో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్న 'రంగస్థలం' కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. మెగా సైన్యం, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడు, ఇంకెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా ప్రకటన రానే వచ్చేసింది. రామ్ చరణ్ హీరోగా, డైరక్టర్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ మేకర్స్ సంస్థ అత్యంత భారీ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రకటించింది. 'గ్రౌండ్ బ్రేకింగ్ కొలాబరేషన్‌కి రంగం సిద్ధమైంది' అంటూ తమ సినిమా గురించి అనౌన్స్ మెంట్ ఇచ్చేసింది. రామ్‌చరణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా స్క్రిప్ట్ తీర్చిదిద్దారు సుకుమార్. 'ఆర్ ఆర్ ఆర్' తర్వాత గ్లోబల్ ఐకాన్‌గా గుర్తింపు పొందారు రామ్‌చరణ్, ఇటు 'పుష్ప' సినిమాతో తగ్గేదేలే అంటూ అందరివాడనిపించుకున్నారు సుకుమార్. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమా మీద మన దగ్గరే కాదు, దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. వాటన్నిటినీ అందుకునేలా చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఈ ఏడాదిలోనే షూటింగ్ మొదలుపెడతారు. 2025 ద్వితీయార్థంలో విడుదల చేయనున్నారు. రామ్‌చరణ్ – సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌కి దేవిశ్రీ ప్రసాద్ పేరు తోడవడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచేస్తోంది. 'రంగస్థలం' బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి చార్ట్ బస్టర్ సాంగ్స్ తో రెడీ అవుతోంది. ఇంతమంది హేమాహేమీలు కలిసి రూపొందిస్తున్న ఈ సినిమా, ప్యాన్ ఇండియా సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని నెవర్ బిఫోర్ అన్నట్టు కలిగించనుంది. సో... గెట్ రెడీ!



# రోడ్డు మీద డీజే పాటలకి డాన్సు చేసేదాన్ని!

అందాల రాశీఖన్నా కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. తెలుగు..తమిళం..హిందీ అంటూ అమ్మడు మూడు భాషల్ని దున్నేస్తుంది. ఎక్కువగా హిందీ చిత్రాలపై దృష్టి పెట్టి పనిచేస్తుంది. టాలీవుడ్ లో ఓ వెలుగు వెలిగిన అమ్మడు మెయిన్ టార్గెట్ బాలీవుడ్ అంటూ ముందుకు వెళ్తోంది. ముంబై కల్చర్ కి అలవాటు పడుతోంది. అక్కడ భామలతో ఎలా పోటీ పడాలో? పక్కా ప్రణాళిక వేసుకుని ముందు కెళ్తుంది. ఇప్పటికే లుక్ పరంగా శరీరంలో చాలా మార్పులే తెచ్చిన సంగతి తెలిసిందే. చబ్బీ లుక్ నుంచి అమ్మడు పూర్తిగా నాజుగ్గా మారిపోయింది. నార్త్ ఆడియన్స్ కి నచ్చే రూపాన్నీ తీసుకొచ్చింది. ఇన్ స్టాలో అమ్మడు పోస్ట్ చేస్తోన్న కొత్త ఫోటోలతో ఆ విషయం అర్దమవుతుంది. ఇక సోమవారం హెూళీ పండుగ అన్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నార్త్ లో బాగా ఫేమస్ అయిన హెూళీని ఎలా సెలబ్రేట్ చేస్తారు? అంటే ఆసక్తిర సంగతులు పంచుకకుంది. అవేంటో ఆమె మాటల్లోనే.. చిన్నప్పుడు హెూలీ పండుగ రాగానే బ్యాగ్ సర్దుకొని రూర్కీలోని మా అత్తయ్య ఇంటికి వెళ్లిపోయేదాన్ని. కజిన్స్ అందరూ వచ్చేవాళ్లు. దాంతో ఇల్లంతా సందడి సందడిగా ఉండేది. పొద్దున్నే లేచి మేమంతా హెూలీ డెకరేషన్ పనులు చూసుకునేవాళ్లం. అలాగే కావాల్సిన రంగులన్నీ సిద్ధం చేసేవాళ్లం. మరోవైపు అత్తయ్య మా కోసం రకరకాల వంటలను తయారుచేసి పెట్టేది. రంగులు చల్లుకుంటూ డీజే పాటలకు చిందులే సేవాళ్లం. అటుగా రొడ్డు మీద వెళ్లే మిగతా డీజేలతోనూ మా గ్యాంగ్ కలిసిపోయేది. అలా.. అలిసిపోయేంతవరకూ ఆ రంగుల్లో తడిసి ముద్దయ్యేవాళ్లం. హెూలీనాడు పసుపు రంగు దుస్తులు ధరించడానికి ఎక్కువ ఇష్టపడతా. ఆ రంగుంపై రకరకాల రంగులు పడుతుంటే ఓ కొత్త రంగు ఉద్భవించినట్లు ఉంటుంది. అందుకే ఆ రంగు కి మొదట ప్రాధాన్యత ఇస్తా. ఇప్పుడు స్నేహితులంతా ఒకే చోట ఉంటే ఆ అల్లరి ఏం తగ్గదు. కానీ ఇప్పుడంతా ఎవరి పనుల్లో వాళ్లు బిజీ అయ్యారు%--% అని అంది.

# ఫ్యామిలీ స్టార్.. లవ్ సౌండ్ షురూ

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ.. మరో 10 రోజుల్లో ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. లైగర్ సినిమాతో డిజాస్టర్ అందుకున్న దేవరకొండ.. ఖుషీతో డీసెంట్ హిట్ కొట్టారు. ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ తో గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. గీతా గోవిందంతో విజయ్ కు బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. ఏప్రిల్ 5వ తేదీన విడుదల కానుంది.స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవల కంప్లీట్ అయింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. మరోవైపు, ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన నంద నందనా, కళ్యాణి వచ్చా పాటలు చాట్ బస్టర్ గా నిలిచాయి. మ్యూజిక్ లవర్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికీ ఫుల్ ట్రెండింగ్ లోనే ఉంటున్నాయి. హెూలీ పండుగ సందర్భంగా మేకర్స్.. ఈ సినిమా నుంచి మూడో సింగిల్ ను విడుదల చేశారు. మధురము కదా మెలోడియస్ లిరికల్ సాంగ్ ను రివీల్ చేశారు. ఈ పాటలో హీరోయిన్.. హీరోపై ఉన్న ఫీలింగ్స్ ను అద్భుతంగా వర్ణిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ క్లాసికల్ టచ్ తో మధురమైన ట్యూన్ అందించారు. శ్రీ మణి సాహిత్యం అదిరిపోగా.. తన వాయిస్ తో శ్రేయా ఘోషల్ ప్రాణం పోసింది. ఇక నందనందనా సాంగ్ లో విజయ్ హైదరాబాద్ వీధుల్లో డ్యాన్స్ చేస్తున్నట్లు కనిపించగా.. ఈ సాంగ్ లో విదేశాల్లో మృణాల్ ఠాకూర్ డ్యాన్స్ వేస్తోంది. విజయ్, మృణాల్ ఇద్దరూ హెూమ్లీగా, ఎంతో అందంగా కనిపిస్తున్నారు. విజువల్స్ తోపాటు బ్యాక్ గ్రౌండ్ అదిరిపోయాయి. ఫుల్ సాంగ్ స్క్రీన్ పై అద్భుతంగా ఉండనుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో మిడిల్ క్లాస్ ఫ్యామిలీ మ్యాన్ గా కనిపించనున్నారు విజయ్.




# దేశవిభజన మత కల్లోలంలో ప్రేమకథతో

ఇటీవల ఫిలింమేకింగ్ తీరు తెన్నులు మారాయి. చరిత్రలో దాగిన ఎన్నో నగ్నసత్యాలను యథాతథంగానో లేదా సినిమాటిక్ లిబర్టీ తీసుకుని తెరపై ఆవిష్కరించేందుకు ఫిలింమేకర్స్ చేస్తున్న కృషిని అభినందించకుండా ఉండలేం. నిజఘటనలతో సినిమాలు తీస్తూ మేకర్స్ ఎన్నో గొప్ప నగ్నసత్యాలను ఆవిష్కరిస్తున్నారు. ముఖ్యంగా చరిత్ర నేపథ్యంలో తెరకెక్కిస్తున్న సినిమాల వల్ల యువతరం ఎంతో విజ్ఞానాన్ని సాముపార్జిస్తున్నారనడంలో సందేహం లేదు. వినోదానికి వినోదం, చరిత్రపై అవగాహన రెండూ దక్కుతున్నాయి.

ఇదే కేటగిరీలో వస్తున్న తాజా చిత్రం బెంగాల్ 1947: యాన్ అన్‌టోల్డ్ లవ్ స్టోరీ%--%. దేవోలీనా భట్టాచార్జీ, సోహైలా కపూర్ నటించిన ఈ హిందీ చిత్రం ట్రైలర్ విడుదలైంది. ఈ చిత్రంలో ఓంకార్ దాస్ మాణిక్‌పురి, ఆదిత్య లఖియా, అనిల్ రస్తోగి, ప్రమోద్ పవార్, అంకుర్ అర్మామ్, సురభి శ్రీవాస్తవ, ఫలక్ రాహి, విక్రమ్ టిడిఆర్., అతుల్ గంగ్వార్ తదితరులు నటించారు. ఇది పీరియాడికల్ డ్రామా.. ఈ చిత్రం శృంగారం మరియు చారిత్రాత్మక గందరగోళం నేపథ్యంలో ఆకర్షణీయమైన కథతో




రూపొందింది. ఈ చిత్రాన్ని మార్చి 29న థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. రచయిత-దర్శకుడు ఆకాశాదిత్య లామా దర్శకత్వం వహించిన ఈ చిత్రం మనల్ని 1947 బెంగాల్ విభజన కాలానికి తీసుకువెళుతుంది. ఇది భారతదేశ విభజనకు జ్ఞాపకార్థం. ఈ గందరగోళ నేపథ్యానికి వ్యతిరేకంగా ట్రైలర్‌లో చూసినట్లుగా విభజితమైన భూమిలో సంక్లిష్టతలతో కూడిన ఒక ప్రత్యేకమైన ప్రేమకథను తెరపై ఆవిష్కరించారు దర్శకుడు. బీజీఎం థీమ్ ని అభిషేక్ రే అందించారు. ఇంతకు ముందు విభజనపై ప్రేమ కథలు, చారిత్రక డ్రామాలను చూసినప్పటికీ, ఈ చిత్రం పూర్తిగా గందరగోళపరిస్థితుల్లో ప్రేమకథను ఆవిష్కరిస్తుంది. ఇది అద్వితీయమైన అనుభవం. ఇది ఆలోచింపజేసే విధంగా అలాగే వినోదాత్మకంగా ఉంటుంది.

ఈ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేస్తున్న దేవోలీనా భట్టాచార్జీ ఇలా పేర్కొంది. నేను ఈ పాత్రకు ఆకర్షితురాలిని కావటానికి అనేక కారణాలు ఉన్నాయి. ముందుగా నన్ను డైరెక్టర్ ఆకాశాదిత్య లామాతో మళ్లీ కలిపింది. నా కెరీర్ ప్రారంభంలో అతని నాటకం మొహెంజొదారోలో కలిసి పని చేయడం నాకు చాలా ఆనందం. ఆ కోణంలో అతడు ఒక కుటుంబీకుడిలా మారిపోయాడు. కానీ మా కనెక్షన్‌కు మించి, పాత్ర చాలా బలంగా విషయపరిజ్ఞానంతో ఉంటుంది. నా సొంత బెంగాలీ- అస్సామీ వారసత్వం సినిమా థీమ్‌లతో లోతుగా కనెక్ట్ అయ్యేలా చేసింది%----% అని తెలిపారు.